| Publication: | **Eenadu** | Edition: | **Hyderabad** |
|---|---|---|---|
| Published Date: | **01 Aug 2015** | Page No.: | **9** |
| Headline: | **Hyderabad is hub for development: Jayesh Ranjan** | Display: | **1/1** |

# అభివృద్ధికి చిరునామా హైదరాబాద్



**విజేతలకు బహుమతులు అందజేస్తున్న జయేశ్‌రంజన్**

నారాయణగూడ, న్యూస్‌టుడే: అభివృద్ధికి అసలుసిసలైన చిరునామా హైదరాబాద్ అని తెలంగాణ ఐటీ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ శాఖ కార్యదర్శి జయేశ్ రంజన్ అన్నారు. టీసీఎస్ (టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్) ఐటీ విజ్-2015 పోటీ శుక్రవారం కింగ్‌కోఠిలోని భారతీయ విద్యాభవన్‌లో జరిగింది. ఇందులో శ్రీచైతన్య జూనియర్ కళాశాల (ఎస్ఆర్‌నగర్) 70 పాయింట్లతో విజేతగా నిలిచింది. శ్రీచైతన్య ఉన్నత పాఠశాల 55 పాయింట్లతో రన్నరప్‌గా నిలిచింది. శుక్రవారం ప్రాంతీయ ఫైనల్ పోటీలు జరిగాయి. 8 నుంచి 12వ తరగతి విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను చాటారు. విజేతలకు ఐపోడ్, ప్రత్యేకంగా రూపొందించిన ట్రోఫీ, పతకాలను అందజేశారు. ఈ సందర్భంగా జయేశ్‌రంజన్ మాట్లాడుతూ.. హైదరాబాద్‌లో జరుగుతున్న అభివృద్ధిని ప్రపంచ దేశాలన్నీ చూస్తున్నాయని అన్నారు. టీసీఎస్ ప్రాంతీయ హెడ్, ఉపాధ్యక్షుడు వి.రాజన్న మాట్లాడుతూ.. పిల్లల్లోని ప్రతిభను ప్రోత్సహించాలనే సంకల్పంతోనే తమ సంస్థ ఈ పోటీలను నిర్వహిస్తోందన్నారు.